## క్లుప్తంగా

### టీఎంఎస్ఎస్ ఇన్‌చార్జ్‌గా జిట్ట భిక్షంమాదిగ



చిట్యాల: టీఎంఎస్ఎస్(తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం) చిట్యాల మండల ఇన్‌చార్జ్ గా చిట్యాల పట్టణానికి చెందిన జిట్ట భిక్షం మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

### స్వాతంత్య్ర సమరయోధుడు పద్మారెడ్డికి నివాళి

కట్టంగూర్ : మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు గోదల పద్మారెడ్డి 32వ వర్ధంతిని కుటుంబ సభ్యులు ఆదివారం ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోదల కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, గజ్జి హనుమంతు, గద్దపాటి యాదయ్య, అక్కెనపల్లి యాదయ్య, భిక్షంరెడ్డి, గోదల వరమ్మ, కొండి రుక్కమ్మ, నిర్మల, బండారు ఊర్మిలమ్మ, వసంత, శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, సుశీల, సరిత, పిచ్చమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నాయకుడికి..**

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరికుప్పల మైసయ్య(60) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, బోయపల్లి స్వామిగౌడ్, బోయపల్లి వెంకన్నగౌడ్, సిలివేరు అంజయ్య, ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, మామిడి నగేష్, నందిపాటి మహేష్, కొత్త నాగరాజు, మెట్టు అశోక్, ఆవుల శ్రీను, చొల్లేటి సతీష్, భిక్షం ఉన్నారు.

### ఈ నెల 11 వరకు గడువు

మర్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చేరేందుకు అడ్మిషన్ల గడువు ఈ నెల 11 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి ఆదివారం ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు, 7–10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఆదర్శ పాఠశాలలో లేదా మీసేవ కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

### మండల వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

శాలిగౌరారం: మండలంలోని ప్రజాప్రతినిధులను అగౌరవపరిచిన మండల వైద్యాధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గంట లక్ష్మమ్మ అన్నారు. ఆదివారం ఎంపీపీ స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. పల్స్‌పోలియో కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులకు కనీస ఆహ్వానం లేకుండా మండల వైద్యాధికారితోపాటూ వైద్య సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా వైద్యాధికారికి ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేశానని, సోమవారం జిల్లా వైద్యాధికారితోపాటూ కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై మండల వైద్యాధికారి సూర్యశిల్పను 'సాక్షి'వివరణ కోరగా పల్స్‌పోలియో కార్యక్రమంపై ఎంపీపీతోపాటూ ఇతర ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వని విషయం వాస్తవమేనన్నారు. మండల వైద్యాధికారిగా ఇటీవలే విధుల్లో చేరడంతోపాటూ పని ఒత్తిడి వల్ల సమాచారం ఇవ్వలేకపోయానన్నారు.

### పంట నష్ట పరిహారం అందించాలి

చిట్యాల: భూగర్భ జలాలు పడిపోవడంతో నీరు లేక ఎండిపోతున్న వరి చేలను వ్యవసాయాధికారులు పరిశీలించి పంట నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న వరి చేలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండిపోయిన వరి చేనుకు ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట లడే రాములు, శంకరయ్య, ఆంజనేయులు, నరేష్, లక్ష్మమ్మ, కిష్టమ్మ, శేఖర్ ఉన్నారు.

### సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న నారి అయిలయ్య

శాలిగౌరారం: వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సభ్యత్వం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి మక్క బుచ్చిరాములు, చలకాని మల్లయ్య, సిరుపంగి రాములు, లింగయ్య, పట్టేటి రాములమ్మ, పార్వతమ్మ, మక్క జానమ్మ, మంజుల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి



నకిరేకల్ : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండటౌన్: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



చిట్యాల: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి



నార్కట్‌పల్లి : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి



కేతేపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ శేఖర్

నకిరేకల్: పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం చేపట్టిందన్నారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**పోలియోరహిత సమాజం నిర్మించాలి**

నల్లగొండటౌన్: పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. డీఎంహెచ్ఓ కొండల్‌రావు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానందం, డీఐఓ జహీరుద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ అరుంధతి, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, పబ్బు సాయిశ్రీ, సందీప్‌గౌడ్, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తిప్పర్తిలో..**

రామగిరి(నల్లగొండ): పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మిలింగారావు అన్నారు. ఆదివారం తిప్పర్తి, మర్రిగూడలో పల్స్‌పోలియో కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. తిప్పర్తి మండల వ్యాప్తంగా 32 బూత్‌లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండలంలో 4259 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారన్నారు. మార్చి 4,5 తేదీల్లో మండల వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఇజాజ్ ఎక్తియాజ్, డాక్టర్ ఫిర్దోస్ ఫర్కంద, డాక్టర్ రాజేష్, సిబ్బంది అలివేలుమంగ, శేషాదేవి, శైలజ, రాములు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

**పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి**

కనగల్: చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ కరీంపాష అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వరూధిని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు తదితరులున్నారు.

**నార్కట్‌పల్లిలో..**

నార్కట్‌పల్లి : పోలియో రహిత మండలంగా నార్కట్‌పల్లిని మార్చాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండల వైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండలంలో 19 బూత్‌ల ద్వారా 2933 మంది 0–5 ఏళ్లలోపు పిల్లలను గుర్తించామని అన్నారు. పల్స్‌పోలియో చుక్కల రాష్ట్ర పరిశీలకుడు సైదులు, మలేరియా జిల్లా అధికారి ఆర్.దుర్గయ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లంల ముత్తయ్య, సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి శ్రీరాములు, రూట్ సూపర్‌వైజర్లు శ్రీనయ్య, శేఖర్, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

**చిట్యాల మండలంలో..**

చిట్యాల: పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాలలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా పట్టణంలోని పలు పల్స్ పోలియో కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి అజార్ అహ్మమద్, డాక్టర్ సత్య నరేష్, సీహెచ్ఓ శ్రీనివాస చక్రవర్తి, పీఎంఓ అనిల్ బాబు, ఎంపీహెచ్ఏ రమేష్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**శాలిగౌరారంలో..**

శాలిగౌరారం: మండలంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 0–5 సంవత్సరాల లోపు పిల్లలు 4465 మంది ఉండగా 4173 మంది చిన్నారులకు(93.46 శాతం) పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి సూర్యశిల్ప తెలిపారు. పోలియో చుక్కలు వేసేందుకు మండల వ్యాప్తంగా 22 బూత్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**కట్టంగూర్‌లో..**

కట్టంగూర్ : మండల కేంద్రంలో పోలియో చుక్కల కేంద్రాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేత ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 3004 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ధనలక్ష్మి, జానకి, పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**కేతేపల్లిలో..**

కేతేపల్లి: పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలవ్యాప్తంగా 2775 చిన్నారులకు గాను ఆదివారం 2598 మందికి (96శాతం) పోలియో చుక్కలు వేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ జగదీశ్‌రెడ్డి తెలిపారు. మండల వైద్యాధికారి అర్చన, సీహెచ్ఓ సుందర్‌నాయక్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్ పాల్గొన్నారు.

**చండూరులో..**

చండూరు: మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ కర్నాటి, వెంకటేశం, వైస్ ఎంపీపీ అవ్వారు గీత శ్రీనివాస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా చండూరు, గట్టుప్పల్ మండలాల్లోని పలు గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యాధికారి రాజు, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, సూపర్‌వైజర్ వెంకటరమణ, డాక్టర్ భాస్కర్, ఏఎన్ఎంలు ప్రేమలత కవిత, ముబీనా, ఆశా వర్కర్లు వేదవతి, ఇడెం లలిత, లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి**

మునుగోడు: ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని మునుగోడులో ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులు 3394 మంది ఉండగా అందులో మొదటి రోజు 3255 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మిగిలినవారికి సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి వేయనున్నారు. వైద్యాధికారులు మాధురి, నర్మద, సిబ్బంది పాల్గొన్నారు.

**నిండు జీవితానికి రెండు చుక్కలు**

మర్రిగూడ: చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 4,544 మంది చిన్నారులను గుర్తించామని, 25 పోలింగ్ కేంద్రాల ద్వారా 4302 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని వైద్యాధికారి డాక్టర్ దీపక్ తెలిపారు. 94శాతం పల్స్ పోలియో పూర్తి చేశామని, మరో రెండు రోజులు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. మండల కోఆప్షన్ మెంబర్ యాకుబ్, వైద్య సిబ్బంది ప్రసాద్, నవీన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కనగల్: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



పోలియో చుక్కలు వేస్తున్న తిప్పర్తి ఎంపీపీ



మునుగోడు: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



చండూరు: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ



మర్రిగూడ: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



గట్టుప్పల్ మండల కేంద్రంలో..



కట్టంగూర్: పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి



శాలిగౌరారంలో ..

### నాంపల్లి సీఐగా నవీన్‌కుమార్



మర్రిగూడ: నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.నవీన్‌కుమార్ శనివారం రాత్రి మర్రిగూడ మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గత నెలలో ఇక్కడే పనిచేసి ఎన్నికల నేపథ్యంలో ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. రెండు వారాల వ్యవధిలోనే అదే సర్కిల్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ జలంధర్‌రెడ్డి శనివారం ఐజీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు. సీఐకి స్థానిక ఎస్ఐ కె.రంగారెడ్డి, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

### అల్పాహారం అందజేత

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆమంచి రాజలింగం ఆదివారం అల్పాహారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే వసతి గృహంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహానికి గోడ గడియారం అందజేశారు.

### బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక

కనగల్: మండల పరిధిలోని దోరెపల్లి గ్రామంలో బీజేటీ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బైరగోని శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మల్లేపల్లి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బక్క శివ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు దాసరి వెంకన్న, సముద్రాల మల్లేష్, మాదగాని సైదులు, ఏడుకొండలు, అశోక్, శ్రీ ను, కొమ్మగోని సైదులు, బైరగోని ఏడుకొండలు, వేణు, కాశి, చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, రమేష్, సురేష్, సాయిలు పాల్గొన్నారు.

### రేషన్ షాపు ప్రారంభం

నార్కట్‌పల్లి: రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ కార్డుదారులకు సరుకులు అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, నూతన డీలర్ కోనేటి నాగలక్ష్మివేణు, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, రేగట్టె నవీన్‌రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పారుపల్లి నాగరాజు, మండల అధ్యక్షుడు తీరెటిపల్లి ఉపేందర్, శిగ భిక్షమయ్య, చింత సైదులు, వంగాల రామదాసు పాల్గొన్నారు.

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి: మండలంలోని నైబాయి గ్రామంలో ఆదివారం హనుమాన్ ఆలయ ద్వితీయ వార్షికోత్సం ఘనంగా నిర్వహించారు. అఖండ దీపారాధన చందన, నవగ్రహాల అభిషేకాలు, లక్ష్మి గణపతి హనుమన్ యజ్ఞం, దీక్ష కంకణం పూజలను ఆలయ ప్రధాన అర్చకులు జానకిరామశర్మ, నరసింహచార్యులు అర్చక బృదం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ సోమ యుగేందర్‌రెడ్డి, సభ్యులు ఫైళ్ళ నర్సిరెడ్డి, సోమ వెంకట్‌రెడ్డి, ఫైళ్ళ జనార్దన్ రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కందకట్ల నర్సిరెడ్డి, పాశం వెంకట్‌రెడ్డి, సోమ నర్సిరెడ్డి, సైదిరెడ్డి, భగవంతరెడ్డి పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కనగల్: మండల పరిధిలోని జి యడవల్లి ఉన్నత పాఠశాల 1992–93 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని సీహెచ్ సరోజ ఆర్థిక సమస్యలతో బాధపడుతోంది. దీంతో ఆమెతోపాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆమెకు రూ.50 వేలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దోటి సునిత, ఏమిరెడ్డి భూపాల్‌రెడ్డి, డి కిషన్‌ప్రసాద్, ఉమాపతి, ఎస్‌కే మునీర్, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా బొమ్మెపల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మి ఇటీవల నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డులో టిప్పల్ ఢీ కొని మృతి చెందింది. పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆమె భర్త కోటేష్‌తోపాటు చదువుకున్న 2005–06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆయన కూతురు సింధు పేరు మీద రూ.40,000 డిపాజిట్ చేసి ఆదివారం గ్రామంలో అందజేశారు. కార్యక్రమంలో సురిగల హరీశ్, బొడ్డు సైదులు, పందుల కృష్ణ, కొండ అంజయ్య, సైదులు, శ్రవణ్, గోపాల్, చిరంజీవి, లింగస్వామి, చంద్రశేఖర్, సతీష్, కోటేశ్, అశోక్, వెంకన్న, సుమన్, శేఖర్ పాల్గొన్నారు.

### ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నల్లగొండటౌన్: లేబర్ అధికారుల పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. సంఘం పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు బైరోజు అంజనేయులు, కోశాధికారి కావునపల్లి సురేష్, సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి, ప్రచార కార్యదర్శి గడగోజు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సయిదా సయ్యద్ కుటుంబ సభ్యులు చిట్యాలలో పునర్నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంపీ, మహ్మద్ మదని సాహెబ్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు ముఫ్తీ సిద్దీఖ్ సాహెబ్, మౌలానా ఎహసానుద్దీన్ ఖాస్మీ, హాఫీజ్ పీర్ షబ్బీర్ హమ్మద్, అబ్దుల్ సమద్ ముఫ్తీ, ఎస్‌కె.ఇబ్రహీం, జహంగీర్, సయ్యద్ అన్వర్, కరీం సదర్, జమీరొద్దీన్, షూకూర్, నిస్సార్, ముబీన్, ముక్తదీర్ అహ్మద్, షకీల్, జావేద్ పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించారు







చెరుకు వెంకన్న  కందుల సోని  విజయలక్ష్మి

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ముగ్గురు ఇటీవల విడుదలైన గురుకుల టీచర్, లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన ఎల్లాపంతుల హరిత కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్, పీజీటీ ఫిజికల్ సైన్స్ విభాగంలో, టీజీటీ జనరల్ సైన్స్ విభాగంలో, టీజీటీ బయోసైన్ విభాగంలో నాలుగు ఉద్యోగాలు సాధించారు. చెరుకు వెంకన్న వృక్షశాస్త్రం జూనియర్ లెక్చరర్, టీజీటీ బయోలజికల్ సైన్స్ విభాగంలో రెండు ఉద్యోగాలు సాధించారు. కందుల సోని జియాలజీ డిగ్రీ కాలేజీ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించింది. ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారిని గ్రామానికి చెందిన సీఐ రాచమల్ల వెంకటేశ్వర్లు, చిట్యాల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, ఏరుకొండ నర్సింహ అభినందించారు. అదేవిధంగా గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జిల్లా విజయలక్ష్మి జూనియర్ లెక్చరర్, టీజీటీ విభాగంలో రెండు ఉద్యోగాలకు ఎంపికయింది. ఈ సందర్భంగా ఆమెను ఆ గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బొడిగె సైదులుగౌడ్, గ్రామ కార్యదర్శి జిల్లా సత్యం అభినందించారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



వైద్యశిబిరంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

కనగల్: శేరి లింగోట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ ఆధ్వర్యంలో ఆదివారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. యోగా, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, యోగా ప్రాణయామం నిర్వహించారు. మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, సెక్రటరీ నీలకంఠం శేఖర్, కోశాధికారి చీదేటి వెంకట్‌రెడ్డి ఎంపీటీసీ నామ కౌసల్యానాగేష్, మాజీ సర్పంచ్ ఆవురేశి క్రాంతిశ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



మంత్రి కోమటిరెడ్డికి తమ సమస్యలను వివరిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

రామగిరి(నల్లగొండ): అంగన్‌వాడీ టీచర్లకు ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తిప్పర్తిలో వినతి పత్రం అందజేశారు. వేతనాన్ని రూ.28 వేలు చేయాలని, తెల్లరేషన్ కార్డులు అందజేయాలని, హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఒక పూట బడులు నిర్వహించాలని, ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నామిరెడ్డి నిర్మల, జిల్లా అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మజ్జిగపు సునిత తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండల కేంద్రంలోని నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన డాక్టర్ నీలకంఠం శేఖర్ ఆదివారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. హాస్పిటల్‌లో సిబ్బంది కొరత ఉందని, ఎక్స్‌రోడ్డులో మినీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. 1500 జనాభా కలిగిన కనగల్ ఎక్స్‌రోడ్డులో రేషన్ షాపు, ప్రాథమిక పాఠశాల, శ్మశానవాటిక, డ్రెయినేజీ, సీసీ రోడ్లు లేవన్నారు. కనగల్ కత్వను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

## ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మునుగోడును తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు పట్టణంలో నాలుగు లేన్ల రోడ్డు విస్తరణతోపాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.24 కోట్ల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్నయాదవ్, వెదిరే విజందర్‌రెడ్డి, కుంభం యాదగిరిరెడ్డి, మేకల మల్లయ్య, ముత్తయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

### 7 నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ: మండల కేంద్రంలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ అర్చకులు లోకవెంకటశర్మ ఆదివారం తెలిపారు. గురువారం శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రవేశం, శుక్రవారం కల్యాణ మహోత్సవం, శనివారం హోమం, రుద్ర హోమం, ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.